# నమస్తే తెలంగాణ

బుధవారం 29 మే 2013

www.namasthetelangaana.com

మన పత్రిక మన ఆత్మగౌరవం

పేజీలు : 14 + 20

Published Simultaneously from **Hyderabad|Karimnagar | Warangal | Khammam | Nalgonda | Mahaboobnagar | Nizamabad |**

సంపుటి : 3 | సంచిక : 7 | వెల : రూ. 4 | హైదరాబాద్ |


మండేకాలం జిల్లా | గరిష్ఠం | కనిష్ఠం • ఖమ్మం 43 | 33 • ఆదిలాబాద్ 42 | 30 • కరీంనగర్ 41.4 | 28 • వరంగల్ 41 | 25.5 • నల్లగొండ 40.5 | 26 • నిజామాబాద్ 40 | 29.8 • మెదక్ 40 | 27 • రంగారెడ్డి 39.3 | 26.5 • హైదరాబాద్ 39 | 30





అవార్డు ప్రదానోత్సంలో కెవి రమణాచారి, సినారె, లక్ష్మీపార్వతి తదితరులు

## ఎన్టీఆర్ జాతీయ సాహితీ పురస్కార ప్రదానోత్సవం

రవీంద్రభారతి, టీ మీడియా: సామాజిక సమస్యలపై ప్రజలు స్పందించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. రవీంద్రభారతిలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా 'ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎన్టీఆర్ జాతీయ సాహితీ పురస్కార ప్రదానోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే ప్రజలు నాయకుల్ని ఎన్నుకోవాలి. ఎన్టీఆర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, సినిమారంగంతో పాటు రాజకీయ రంగంలో 9 నెలల్లో అధికారంలో రావటం ప్రపంచంలోనే తొలిసారి అంటూ పేద ప్రజల ఆకలి తీర్చటానికి ఆయన చేసిన కృషిని గుర్తుచేస్తూ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఓరియా రచయిత పద్మశ్రీ డాక్టర్ మనోజ్ దాస్‌ను ఘనంగా సత్కరించి ఎన్టీఆర్ జాతీయ సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. సంప్రదాయ సత్కారంతో పాటు లక్షరూపాయల నగదు, జ్ఞాపిక ప్రదానం చేశారు. డాక్టర్ లక్ష్మీపార్వతి స్వాగతం పలుకుతూ పురస్కార నేపథ్యం గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పొలిట్ బ్యూరో సభ్యులు డాక్టర్ కె.వి.రమణా చారి అధ్యక్షతన జరిగిన సభలో పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి , సమాచారహక్కు కమిషనర్ పి.విజయబాబు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ ఎన్టీఆర్ సినీ, రాజకీయ వ్యక్తిత్వాన్ని ఘనంగా ఆవిష్కరిస్తూ నివాళులు అర్పించారు.